ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురు వారము, ఆగస్టు 17, 2006

12 వ శా. స. VII స. వాల్యూం -- VI నంబరు --1

శక సంవత్సరము - 1928, శ్రావణం - 26

## THURSDAY, THE 17th AUGUST, 2006

**12 L.A. VII S. VOL-- VI No. - 1**

26 **- Sravan, 1928 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఏడవ సమావేశము : మొదటి రోజు )
గురువారము, ఆగస్టు, **2006**
సభ ఉ. గం. **10.00** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. ప్యానల్ స్పీకర్ల ప్రకటన
3. ప్రకటన
4. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

-----------

( జాతీయ గీతాలాపన అనంతరం   సమావేశం ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

( గౌరవసభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Today, I have received five adjournment motions.

The adjournment motion given notice of by Sri Nara Chandrababu Naidu Garu and others regarding the failure of the government in taking precautionary measures to prevent loss of life and damage to the property because of the recent floods in the state and to provide relief has been disallowed.

The adjournment motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding negligence of the government, in providing relief and rehabilitation to those affected by floods in telangana region has been disallowed.

The adjournment motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding the loss of life and property in the recent floods due to lack of foresight on the part of the government and failure to provide immediate relief and rehabilitation measures has been disallowed.

The adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the loss of life and property because of the recent floods in the state and the relief and rehabilitation measures to be taken has been disallowed.

The adjournment motion given notice of by Sri Akbaruddin Owaisi Saheb and others regarding the devastation and loss of life caused by the recent heavy rains and floods in the state and ommission and commission of the government in responding to the situation has also been disallowed. క్వశ్చన్ అవర్ తరువాత బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ  మీటింగ్ వుంది కాబట్టి , ఈ యిస్యూస్ అన్నీ బిఎసిలో ఫైనలైజ్ చేసి మీ మీ ప్రయారిటీస్‌ను బట్టి టేకప్ చేద్దాము.  ఫస్ట్ అవర్ క్వశ్చన్ అవర్.  క్వశ్చన్ అవర్ తరువాత యిమీడియేట్‌గా బిఎసి పిలవడం జరుగుతుంది.

( వివిధ ప్రతిపక్ష పార్టీల సభ్యులు లేచి నిలబడ్డారు )

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, మూడ్ ఆఫ్ ది హౌస్ కూడా గమనించండి.

మిస్టర్ స్పీకర్: ప్రశ్నోత్తరాల సమయం తరువాత యిమీడియేట్‌గా బిఎసి కాల్ చేసి, బిఎసిలో ఫైనలైజ్ చేద్దాము.

శ్రీ యం . సత్యనారాయణ రావు: అధ్యక్షా, సీనియర్ మోస్ట్ శాసనసభ్యులైన శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు గారి జన్మదినం ఈరోజు. వారు అనుభవంలో, వయసులో కూడా సీనియర్.

మిస్టర్ స్పీకర్: శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు గారికి అందరు సభ్యుల తరఫున జన్మదిన శుభాకాంక్షలు.

( సభ్యులందరూ హర్షధ్వానాలు చేశారు )

వరదలపై డిస్కషన్‌కు సంబంధించి క్వశ్చన్ అవర్ తరువాత బిఎసిలో నిర్ణయం తీసుకుందాము.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): ' మేము రెడీగా వున్నాము ' అని ప్రభుత్వం చెప్పింది.

MR. SPEAKER: After completion of the question hour, I will call for the B.A.C. meeting, in which all the issues to be discussed for the next few days can be finalized and I would run the House accordingly. ప్రశ్నోత్తరాల సమయం తరువాత బిఎసి సమావేశం జరుగుతుంది. బిఎసి నిర్ణయం చేస్తుంది.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూల్): అధ్యక్షా, క్వశ్చన్ అవర్ పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్: ఫస్ట్ అవర్ క్వశ్చన్ అవర్. క్వశ్చన్ అవర్ తరువాత బిఎసిలో అన్ని యిస్యూస్‌కి సంబంధించి ఎజండా ఫిక్స్ చేయండి. I will run the House accordingly.

డాక్టర్ జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): ఈ మధ్యకాలంలో వచ్చిన విపత్తులలో యిది చాలా పెద్దది.

మిస్టర్ స్పీకర్: అందుకే బిఎసిలో డిసైడ్ చేద్దాము అని చెప్పాను.

( ఇంటరప్షన్స్ )

I am sorry. సమావేశపు మొదటి రోజు బిఎసి పెట్టడం సాంప్రదాయంగా వస్తోంది. ఆ సమావేశంలో ఏ అంశాలకు ప్రాధాన్యత యివ్వాలనేది చూద్దాము. I leave it to you.

శ్రీ పి. కేశవ్: తాము చర్చలకు, సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నట్లుగా మీడియా ద్వారా, పేపర్ల ద్వారా ప్రభుత్వం చెబుతోంది.

మిస్టర్ స్పీకర్: ప్రశ్నోత్తరాల తరువాత బిఏసి పిలుద్దాము. మీ మీ అభిప్రాయాల ప్రకారం నిర్ణయం తీసుకుందాము.

( ఇంటరప్షన్స్ )

Now, I will take up the Question Hour. Question No. 5521

(ఇంటరప్షన్స్ )

The matter is very important; there is no second opinion about it. However in what form it has to be taken up will be decided in the B.A.C., meeting. You are all members in the B.A.C., and your views will be definitely taken into consideration. క్వశ్చన్ అవర్ ఒక గంటలో ముగిద్దాము. 11 గంటలకు బిఏసి సమావేశం పెట్టుకుందాము.

శ్రీ పి. కేశవ్: అన్ని పార్టీలు తమ తమ సలహాలతో రెడీగా వున్నాయి. ప్రభుత్వం తాము జవాబు యివ్వడానికి సిద్ధంగా వున్నట్లుగా పేపర్ల ద్వారా, టివి ఛానల్స్ ద్వారా తెలిపింది. ఇంకా ఎందుకు జాప్యం?

Mr. SPEAKER: At 11' o clock, I will convene the B.A.C., meeting. Today, 10 a.m., to 11 a.m., is fixed for the question hour and after that we can finalize the agenda in the B.A.C. ఫస్ట్ అవర్ పూర్తిగా ప్రశ్నోత్తరాలు వుంటాయి. మిగతా ఎజండా బిఏసిలో ఫైనలైజ్ చేయండి.

( ఇంటరప్షన్స్ )

I am sorry, now I have to go with the Question Hour. ఫస్ట్ అవర్ పూర్తిగా ప్రశ్నోత్తరాలు వుంటాయి. మిగతా ఎజండాకు సంబంధించి బిఏసిలో మీ మీ అభిప్రాయాలు తెలుసుకున్న తరువాత ఫైనలైజ్ చేద్దాము, not now.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, రాష్ట్రంలో అనేక సంవత్సరాల తరువాత భారీ ఎత్తున వరద బీభత్సం వచ్చింది. ఆ పరిస్థితులను గురించి చర్చించడం అవసరం అని ప్రభుత్వం భావిస్తోంది. ఇటువంటి పరిస్థితులలో తీసుకున్న చర్యలను గురించి, తీసుకోవలసిన చర్యలను గురించి శాసనసభ ద్వారా ప్రజలకు తెలియజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. క్వశ్చన్ అవర్ జరిపించండి. బిఏసి సమావేశానికి అన్ని పార్టీలను పిలిపించండి. బిఏసిలో సమయం కేటాయిస్తే మా సభ్యులు, వివిధ పక్షాల సభ్యులు యిచ్చిన సూచనలు , హౌస్‌లో సభ్యులు యిచ్చే సూచనలు తీసుకోవాలనే వుద్దేశంతో ప్రభుత్వం వుంది. మేమే చర్చలకు ఆహ్వానించాలని అనుకున్నాము. ప్రతిపక్షాలు కూడా చర్చలు కావాలని అడగడం జరిగింది. బిఏసిలో టైమ్ ఫిక్స్ చేసినట్లయితే ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా వుంది.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోండి.

మిస్టర్ స్పీకర్: అందరూ ఒకటే యునానిమస్‌గా కోరుతున్నప్పుడు అభిప్రాయ సేకరణ ఎందుకు?

( ఇంటరప్షన్స్)

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఇది వరదలకు సంబంధించిన సీరియస్ యిస్యూ. దాన్ని గురించి ముందు డిస్కస్ చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వం రెడీగా వుందని అన్నారు. ప్రభుత్వం రెడీగావున్నప్పుడు వాయిదా వేయవలసిన అవసరం లేదు. అందువల్ల క్వశ్చన్ అవర్ వాయిదా వేసి వరదలపై డిస్కషన్ డైరెక్ట్‌గా చేపడితే బాగుంటుంది. రెండవ అంశం – బిఏసి అని అంటున్నారు. తమరు ఉదయం 11 గంటలకో, 11.30 గంటలకో పిలుస్తారు. రేపటి నుండి వచ్చే ఎజండా బిఏసి ద్వారా ఫిక్స్ అవుతుంది. ఈ రోజు ఎజండా బిఏసి ద్వారా ఫిక్స్ చేయడం కరెక్ట్ కాదు. ఈరోజు ఎజండా ప్రకారం వున్న క్వశ్చన్ అవర్‌ను వెయివ్ చేయండి, లేదా పోస్ట్‌పోన్ చేయండి. వరదల యిస్యూ టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రివర్యులు చెప్పింది వాస్తవం . చాలా సంవత్సరాల తరువాత బీభత్సమైన వరదలు వచ్చాయి. ప్రభుత్వం ఇంతకుముందే పత్రికల ద్వారా , ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ' మేము శాసనసభలో యింకా వివరంగా చర్చిస్తాము. ఎవరు ఏమి చెప్పినా, అందరి సలహాలు తీసుకొని పనిచేస్తాము' అని చెప్పింది. మరలా బిఏసిలో చర్చించవలసిన అవసరం ఏమి వుంది? ప్రభుత్వం సిద్ధంగా వుంది. సహాయక చర్యలు వెనుకబడ్డాయి. అనేక యిబ్బందులు ఏర్పడ్డాయి. అందువల్ల క్వశ్చన్ అవర్ వాయిదా వేసి వరదలకు సంబంధించిన డిస్కషన్ చేపట్టండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, గతంలో ఎన్నడూ లేనంతగా, ఒకేసారి ఊహించని రీతిలో ప్రకృతి వికటాట్టహాసం చేయడం వల్ల రాష్ట్రం అతలాకుతలం అయింది. దీనికి సంబంధించి చర్చ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ప్రతిపక్షాలు వెంటనే చర్చ జరగవలసిన అవసరం వుందని భావిస్తున్నాయి. దీన్ని ప్రశ్నోత్తరాల తరువాత చేపట్టాలా, మొదటే చేపట్టాలా అనేది చర్చ. తమరు తమ విశేషాధికారాలను ఉపయోగించి వెంటనే చర్చ జరపడానికి చర్యలు తీసుకోవలసిందిగా మా పార్టీ తరపున కోరుతున్నాను.
ఉ.10.10

డా.జి. విజయరామారావు : స్పీకర్ సార్, 1977 తరువాత ఇంత పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించిన వరదలు మన రాష్ట్రంలో రాలేదు. ఈ వరదల వల్ల అపారమైన ఆస్థి, ప్రాణ నష్టం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా అపారమైన నష్టం జరిగింది ఈ వరదల వల్ల. ఇంతకంటె పెద్ద సమస్య ఏముంటుంది అధ్యక్షా? క్వశ్చన్ అవర్ ఇంత కంటే పెద్ద సమస్య కాదు. కాబట్టి తక్షణమే వరదల విషయాన్ని చర్చకు తీసుకోవాలి. ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉందని మంత్రివర్యులు చెపుతున్నారు. కాబట్టి వెంటనే చర్చను చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాను.

جناب اکبرالدین اویسی۔ جناب اسپیکر صاحب اس مسئلہ پر سب سیاسی پارٹیاں متفق ہیں۔ 20 سال کے بعد ریاست آندھرا پردیش میں طوفان کی وجہہ سے ایسی تباہی و بربادی ہوئی ہے۔ آج کے اخبارات میں محکمہ موسمیات کی جانب سے آئندہ 48 گھنٹوں میں ریاست کے ساحلی اضلاع میں طوفان و بادوباراں آنے کی پیش قیاسی کی گئی ہے ۔ اس پر بھی ہم لوگ بات کرسکتے ہیں۔ میں آپ سے گذارش کرتاہوں کہ یہ بہت ہی اہم مسئلہ ہے۔ سب سے پہلے اس پر مباحث ہوناضروری ہے ۔ اس سے نہ صرف عوام بلکہ ریاست کے مفاد میں بھی اچھا ہوگا۔

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, బిఏసిలో ఉండే సభ్యులందరూ కూడా ఇప్పుడు తమ తమ అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు. కాబట్టి దీనినే బిఏసి మీటింగ్ అనుకోండి. గవర్నమెంట్ కూడా రెడీగా ఉంది. ప్రతిపక్షాలు కూడా అదే కోరుతున్నారు. మొత్తం హౌజ్ మూడ్ ఒకే విధంగా ఉంది. మీకు పూర్తి అధికారం ఉంది. ఈరోజున లక్షలాది మంది వరద బాధితులు ఎదురుచూస్తున్నారు అసెంబ్లీలో ఏ విధంగా చర్చ జరుగుతుందోనని. క్వశ్చన్ అవర్ పేరుతో ఇష్యూని పక్కకు పెట్టొద్దు. ఈ ప్రధానమైన సమస్యను చర్చించి, వరద బాధితులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి వెంటనే చర్చను చేపట్టాలని మా పార్టీ తరఫున కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) : అధ్యక్షా, ఇది ప్రధానమైన సమస్య అయినప్పటికీ, తమరు వస్తూనే ఒక రూలింగ్ ఇచ్చారు. ఏమని అంటే, బిఏసిలో నిర్ణయించి, మాట్లాడుదామని. కాబట్టి వెంటనే బిఏసి మీటింగ్‌ను కన్వీన్ చేసి, ఈ ఐటెమ్‌ను టేకప్ చేస్తే బాగుంటుంది.

MR. SPEAKER: Everybody has expressed their opinion. By and large, the mood of the House is that this subject is of paramount importance. చాలా ముఖ్యమైన ఇష్యూ ఇది. Even the Government has came forward and immediately after the question hour I will call for the B.A.C., and fix up the time schedule for discussion of all the issues. దయచేసి గౌ.సభ్యులు ఒక విషయాన్ని గమనించాలి. ప్రతి అంశానికి ఒక సమయం అనే దానిని మనం నిర్ణయించుకోవాలి. Even the government has to prepare a note on the issue and circulate among the Members that would facilitate a meaningful debate. Now, within one hour I will complete the question hour. Question No.5521. Minister for Cooperation …

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

You have to cooperate to complete the question hour.

( తె.రా.స.సభ్యుల నుండి అంతరాయం )

క్వశ్చన్ అవర్ పూర్తి చేసిన తరువాత, బిఏసిలో మాట్లాడుకుని సమయాన్ని కేటాయించుకుందాము. ఈ అంశాన్ని వెంటనే టేకప్ చేస్తాను. After the question hour, we will fix up the time schedule for all the issues in the B.A.C. ఎందుకంటే సమస్య అన్నది ముఖ్యమైనదే. విజయరామారావుగారూ this subject will be taken up first. ఈ సబ్జెక్టుకు ఇంత టైమ్ అని మనం నిర్ణయం చేసిన తరువాత డిస్కస్ చేసుకుందాము. In the mean while, let us complete the question hour.

(తెలుగుదేశం, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, తె.రా.స., బిజెపి సభ్యులు తమ తమ సీట్ల వద్ద నిలబడి అంతరాయం కల్గించసాగారు )

I request all the Members to cooperate.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఏ ప్రశ్నకు సమాధానం ......

(అంతరాయం )

లక్ష్మీనారాయణగారూ, ఒక నిమిషం .......ఈ రోజు లిస్టు అయిన క్వశ్చన్స్ అన్నీ ఇంపార్టెంటే. కాబట్టి ఒక గంట లోపల వాటిని పూర్తి చేసి, బిఏసి లో నిర్ణయం చేసుకుందాము. I will take up all the issues only after fixing up the time in the B.A.C.

DR. G. VIJAYA RAMA RAO: If this is the case, there cannot be any meaning for Rule 63.

MR. SPEAKER: హౌజ్ యొక్క మూడ్‌ను చూసే ఈ నిర్ణయానికి వచ్చాము. If you want a discussion, the Government has to circulate a note to the Hon'ble Members. గవర్నమెంట్ ఒక నోట్‌ను సర్క్యులేట్ చేయాలి. వివరాలు ఇవ్వాలి. ఆ వివరాలు ఆధారంగా చేసుకుని, అప్పుడే మీరు మాట్లాడటానికి స్కోప్ ఉంటుంది. Then scope of the discussion will be more specific. అందుకొరకు, to facilitate a better discussion with some facts and figures, the government will be asked to circulate a note on it. Based on that note, you can take up discussion. In the mean while, we will complete the question hour.

(ప్రతిపక్షాల నుండి అంతరాయం కొనసాగింపు)

You are aware that question hour is also important.

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

ఈ అంశాన్ని ఇప్పుడే చర్చించాలంటున్నారు. ఎస్..చర్చిద్దాము. అయితే చర్చించడానికి మెటీరియల్ అవసరం ఉంటుంది. కాబట్టి ఆ మెటీరియల్ గవర్నమెంట్ ఇచ్చేలోపల, క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకుని, బిఏసిలో మనం ఎజెండా ఫైనలైజ్ చేసుకుందాము. To have a meaningful debate, you need a note on it and time has to be allotted by the B.A.C. In the mean while, we will complete the question hour.

(అంతరాయం )

మీరు దయచేసి కూర్చోండి. అన్ని రాజకీయ పక్షాలు తమ తమ అభిప్రాయాలు చెప్పాయి. ఈ ప్రధానమైన ఇష్యూకి న్యాయం జరగాలంటే ఏ విధంగా మనం టేకప్ చేసుకోవాలో మీకు చెప్పాను. ఇప్పుడు ప్రభుత్వమూ అంగీకరించింది, మీరూ అంగీకరించారు. కాబట్టి, ప్రశ్నోత్తరాలు పూర్తి చేయనీయండి. పట్టింపులు వద్దు. We will take it up.

(అంతరాయం )

The House has to run with certain conventions and practices. .మీరు చర్చలో సమర్థవంతంగా పార్టిసిపేట్ చేయాలంటే, you need to be circulated a note on the issue.

డా.ఎన్. జనార్ధనరెడ్డి :గవర్నమెంట్ రెడీగా ఉంది.

మిస్టర్ స్పీకర్ : గవర్నమెంట్ రెడీగా ఉన్నా, ఈ ఇష్యూకి ఎంత సమయం కేటాయించాలి అనే దానిపైన మనం నిర్ణయం చేద్దాము. We have to sit and finalize it Janardhan Reddy Garu. Let me complete the question hour and after that I will take it up.

(అంతరాయం )

To facilitate the discussion, let us complete the question hour. 45 నిమిషాల్లో క్వశ్చన్ అవర్ కంప్లీట్ చేసుకుందాము. In the mean while, the government will also get ready with the note.

శ్రీ పి.కేశవ్ : సార్, శాసనసభ సమావేశాలు జరగబోతున్నాయని తెలిసీ కూడా ప్రభుత్వం నోట్‌ను కూడా సిద్ధం చేసుకోలేకపోయిందా? అయినా కూడా మేము రెడీగా ఉన్నాము.

మిస్టర్ స్పీకర్ : బిఏసిలో ఫైనలైజ్ అవుతుంది. మీరూ రెడీగా ఉన్నారు, వారూ రెడీగా ఉన్నారు. అందుకే క్వశ్చన్ అవర్ తరువాత we will fix up the time schedule in the B.A.C.

శ్రీ పి.కేశవ్ : సమస్యలు చాలా ఉన్నాయి. కాబట్టి చర్చకు మనం టైమ్ లిమిట్ పెట్టుకుందాము.

MR. SPEAKER: Kindly understand, it is a matter of one hour.

(ఈ దశలో శ్రీ సున్నం రాజయ్య భద్రాచలం పూర్తిగా మునిగిపోయిందంటూ వెల్ దగ్గరకు వచ్చారు.ఆయన్ని అనుసరిస్తూ, శ్రీ ఎం.నర్సింహా, శ్రీ జె.రంగారెడ్డి, శ్రీ కట్టా వెంకట నర్సయ్య, శ్రీ కె. లక్ష్మణమూర్తి కూడా వచ్చారు)

ఒక గంటలో క్వశ్చన్స్ పూర్తి చేసుకుందాము. ఆ తరువాత బిఏసిలో నిర్ణయం తీసుకుందాము. Please get back to your seats. This is not proper.

ప్రతి సమావేశంలో ముందు రోజు we will have B.A.C. meeting, in which priorities will be finalized and accordingly time schedule is fixed up.

(ఈ దశలో సిపిఐ(ఎం)సభ్యులు పోడియం మెట్ల మీద కూర్చోగా, తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి అంతరాయం కల్గించసాగారు)

## ప్యానల్ స్పీకర్ల ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that I am nominating the following Members to be on the panel of Chairmen for the seventh sessions:

1) Sri U. Purushotham Reddy
2) Sri B. Vedavyas
3) Dr. G. Kutuhalamma
4) Sri D. Narendra Kumar
5) Sri A. Govind Naik

(INTERRUPTIONS)

MR. SPEAKER: Now, go back to your seats.

ఉ.10.20

(At this juncture S/Sri Sunam Rajaiah, J. Rangareddy, K. Venkata Narsaiah,M. Narasimha and K. Lakshmana Murthy, CPM Members rushed to the podium and squatted on it demanding to take up their Adjournment Motion immediately. Sri K. Subbarayudu and some other Members of Telugu Desam followed the suit making similar demand.)

MR. SPEAKER: The House is adjourned for ten Minutes.

(The House then adjourned at 10.21 AM.)

( సభ తిరిగి ఉదయం 10.40 గంటలకు సమావేశమైనది)

( మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానం వహించారు )

( పోడియం వద్దనున్న సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: I request the Members to kindly cooperate with the Chair. Please resume your seats. If this is the situation, it is very difficult to discuss the issues.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

Please resume your seats. I will request the Panel Chairman to Chair the House and he I will take up the Question Hour, meanwhile I will call for the meeting of the Business Advisory Committee wherein a decision can be taken-up.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )

In order to facilitate for the discussion, you will be in need of a Note from the Government. ఇటీవలి కాలంలో వచ్చిన వరదలకు సంబంధించి ప్రభుత్వం వారు ఏమి చేసారు, ఏమి చర్యలు తీసుకున్నారు అనే విషయాలపై ప్రభుత్వం ఒక నోట్ ఇస్తుంది. ఆ నోట్ సర్క్యులేట్ చేయాలి కదా. బి.ఎ.సి. కి పిలుస్తాను. మీరు బి.ఎ.సి. కి రండి..

( తిరిగి అంతరాయం )

ప్రస్తుతం వున్న పరిస్థితిని గమనించే చెబుతున్నాను. అందరికీ కావలసింది చర్చ. ఆ చర్చ జరగాలంటే మీకు సమాచారం అందించాలి కదా. ఆ సమాచారం ప్రభుత్వం ఇవ్వాలి కదా. మనం బి.ఎ.సి. లో కూర్చుని వెంటనే టేకప్ చేద్దాము. అంత వరకూ ప్రశ్నోత్తరాలను జరగనిద్దాము. ఒక ప్యానెల్ స్పీకర్‌ను ఇక్కడ వుంచి హౌజ్‌ను నడవనిద్దాము. .... మీకు ఇంత పట్టుదల ఎందుకు ?

( '' వరదలపైన చర్చ జరగాలి '' అని తెలుగుదేశం సభ్యులు ' వెల్ ' లో నిలబడి నినాదాలు చేసారు )

MR.SPEAKER: Please try to understand. You are all senior most Members well-versed with the rules and regulations of this august House. దానిపైన చర్చ చేపట్టినా

ప్రభుత్వం ఒక నోట్ ఇవ్వాలి కదా. ప్రభుత్వం నోట్ ఇచ్చిన తరువాత దానిపైన మీరు మాట్లాడుదురు గాని. Please don't go for prestige.

( తిరిగి అంతరాయం )

పౌజ్ నడుస్తూ వుండగా బి.ఎ.సి. కన్వీన్ చేద్దాము. అప్పుడు ఒక నిర్ణయం చేద్దాము. దయచేసి ముందర క్వశ్చన్ అవర్‌ను కానివ్వండి. Beyond this, I cann't help.

( తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు )

అవునండీ, మీరు చెప్పింది కరెక్టే, చర్చిద్దాము. చర్చించాలంటే, you need a Note from the Government, without which, you cannot discuss over the issue. As I have already you, I will convene a meeting of the Business Advisory Committee wherein you can express your opinion. సుబ్బారాయుడు గారూ, ఈ విధంగా ఇక్కడ వాదాలు, చర్చలు ఎందుకు ? మనకు రూల్స్, కన్వెన్షన్లు, సాంప్రదాయాలు వున్నాయి.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )

నేను చెప్పేది దయచేసి వినండి. ప్రభుత్వం నుంచి ఒక నోట్ రావాలి మనకు. ఆ నోట్‌ను వారు ఎంత సమయంలో ఇస్తారు, ఎప్పుడిస్తారు అనేది మనం నిర్ణయం చేద్దాము. I request the all the Members to kindly cooperate with a the Chair. చర్చ జరగాలి అంటే ఈ విధంగా ఇక్కడ మాట్లాడితే జరగదు. Under these circumstances, discussion cannot be taken-up.

( '' వరదలపైన చర్చ జరగాలి '' అని తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నినాదాలు చేసారు )

## ప్రకటన

MR.SPEAKER: I am to announce to the House that Smt. Konda Surekha, MLA has surrendered before the First Additional Judicial Magistrate of First Class Warangal on 03rd August, 2006 in C.C.No. 768/2005 and She has been released on bail vide Orders No. CRL MP No. 2187/2006.

(Interruptions)

While running the House chaired by the Panel Chairman who will take-up the Question Hour, I will convene a meeting of the Business Advisory Committee wherein we will discuss and take a final decision as to which issue has to be taken-up first and when to take-up.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మీరు ఇట్లా చేస్తే, ఏమి చర్చిస్తారు, ఎట్లా చర్చిస్తారు ? నోట్ లేనిదే ఎట్లా చర్చిస్తారు ? వారి దగ్గర వున్న సమాచారంతో ప్రభుత్వం ఒక నోట్‌ను ఇవ్వాలి. I know this is a very important public issue. But, unless you cooperate with the Chair, you cannot discuss anything.

( పోడియం వద్ద నున్న సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ప్రశ్నోత్తరాల సమయం నడుస్తూ వుంటుంది. సైమల్టేనియస్‌గా బి.ఎ.సి. మీటింగ్ జరుగుతూ వుంటుంది. మనం బి.ఎ.సి. లో ఫైనలైజ్ చేద్దామని అంటున్నాను. ఆ విధంగా హౌజ్‌ను కంటిన్యూ కానివ్వండి.

( తిరిగి అంతరాయం )

దయచేసి మీరు పట్టింపులకు పోకండి. Once again, I am requesting the Members to kindly cooperate with the Chair to conduct the Business. Immediately after the Question Hour, there will be a meeting of the Business Advisory Committee wherein you can discuss and take a final decision.

( తిరిగి అంతరాయం )

I can understand the mood of the House.

ఉ.10.50

శ్రీ పి. కేశవ్: డిస్‌కషన్ స్టార్ట్ చేయండి....

మిస్టర్ స్పీకర్: రెండూ కాంకరెంట్‌గా నడుపుదాము. నేను ఆప్షన్ ఇస్తున్నాను. I did my best to facilitate the Members to participate in the Question Hour while on the other hand, I will convene a meeting of the Business Advisory Committee to sort out the problems. బిజినెస్ కంటిన్యూ చేయాలి. వరద గురించి చర్చ బి.ఏ.సి.,లో మాట్లాడి హౌజ్‌కి మళ్లీ వచ్చి చర్చిద్దాము. ఇలా అయితే ఎలా? I am trying to help you. వీలైనంతవరకూ మీకు సహాయం చేయాలని కోరుకుంటాను. కొన్ని ప్రాక్టీసెస్ ఉంటాయి. కాదని చర్చ ఎలా చేస్తారు? ప్రభుత్వం నుండి నోట్ రానిదే ఏమి చర్చిస్తారు? ఈ రోజు మొదటి రోజు. అన్ని ఇష్యూస్ టేకప్ చేద్దాము. ఈ విధంగా అయితే చర్చించలేము. I will ensure that all the issue will be take-up for discussion. Please cooperate with the Chair. I am repeatedly assuring the Members that while running the House, by the Panel Chairman, by taking-up the Question Hour, I will convene a meeting of the Business Advisory Committee.

(Interruptions)

All the Questions are postponed to the later date.

All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.6 of 2006), as required under Clause 2 (a) of article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Excise (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.5 of 2006), as required under Clause 2 (a) of article 213 of the Constitution of India.

3. A copy in each of the following Ordinances, as required under Clause 2 (a) of article of 213 of the Constitution of India:

i) The Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.4 of 2006).

ii) The Andhra Pradesh Para Medical Board Ordinance, 2006 (A.P. Ordinance No.7 of 2006).

4. A copy of Sri Venkateswara Vedic University Ordinance, 2006 (A.P. Ordinance No.8 of 2006), as required under Clause 2 (a) of article 213 of the Constitution of India.

Immediately after adjourning the House, there will be a meeting of the Business Advisory Committee in my chambers. Therefore, I request you to kindly attend the same.

The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. on Friday, the 18th August, 2006.

(The House then adjourned at 10.52 a.m. to meet again at 8.30 a.m. on Friday, the 18th August, 2006.)